
# IMMANUEL BIBLE COLLEGE

CHRISTIANPET NIDUBROLU




మొదట ధర్మంగా ప్రకృతి సంబంధమైన ఆదాము వచ్చిన తరువాత ఆత్మ సంబంధమైనవారు యేసుప్రభువు (రెండవ ఆదాముగా) పౌలుగారు మనకు చూపించారు. ఒక ఉదాహరణ. **1కొరింధి 15:44-46- "ప్రకృతి సంబంధమైన శరీరముగా విత్తబడి ఆత్మ సంబంధమైన శరీరముగా లేపబడును. ప్రకృతి సంబంధమైన శరీరమున్నది గనుక ఆత్మ సంబంధమైన శరీరముకూడా ఉన్నది.** ఇందు విషయమై ఆదామును మొదటి మనుష్యుడు జీవించు ప్రాణి ఆయెనని వ్రాయబడియున్నది. కడపటి ఆదాము జీవింపజేయు ఆత్మ ఆయెను. ఆత్మ సంబంధమైనది మొదట కలిగినది కాదు. ప్రకృతి సంబంధమైనదే మొదట కలిగినది. తరువాత ఆత్మ సంబంధమైనది".

అరణ్యంలో ప్రజలు త్రాగుటకు బండనుండి నీళ్ళు బయలుదేరునని మోషేతో సెలవియ్యగా .. నిర్గమ 17:516- "అందుకు యెహోవా .. నివు ఆ బండను కొట్టగా... **సంఖ్యా 20-8-** "అంతట యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను. నీవు నీ కర్రను తీసుకొని నీవును నీ సహోదరుడైన అహరోనను ఈ సమాజమును పోగుచేసి వారి కన్నులయెదుట ఆ బండతో మాటలాడుము. అది నీళ్ళనిచ్చును. నీవు వారి కొరకు నీళ్ళను బండలోనుండి రప్పించి సమాజమునకును వారి పశువులకును త్రాగుటకిమ్ము". **ద్వితి. 32:4- "ఆయన ఆశ్రయ దుర్గముగా నున్నాడు. ఆయన కార్యములు సంపూర్ణము. ఆయన చర్యలన్నియు న్యాయములు. ఆయన నిర్దోషియై నమ్ముకొనదగిన దేవుడు ఆయన నీతిపరుడు యదార్థవంతుడు".**

మనం బోధించబడ్డాం. **1కొరింధి 10:11-** "ఈ సంగతులను మనకు దృష్టాంతములుగా వారికి సంభవించి యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడెను". ఈ విషమాలను వారికి (ఇశ్రాయేలీయులకు) జరిగాయి. వారికి సంఘం (ఆత్మీయ ఇశ్రాయేలీయులు) నేర్చుకోవాలి.

మనం 4వ వచనంలో చూస్తాం. "అందరం ఆత్మ సంబంధమైన ఒకే పానీయమును పానము చేసిరి. ఏలయనగా తమ్మును వెంబడించిన ఆత్మ సంబంధమైన బండలోనిది త్రాగిరి. **ఆ బండ క్రీస్తే".** వెంబడించిన అనే పదానికి **"వారితో కూడా ఉండడం"** అని అర్థం.

తండ్రిచేత బాధింపబడి (కొట్టబడి) పరిశుద్ధాత్మ అనే నీరును ఇచ్చినదిగా బండ యేసుక్రీస్తుకు సాదృశ్యంగా ఉంది. యేసుక్రీస్తు చెప్పారు. ఎవరికైనా దాహం అయితే (నీరు త్రాగాలనుకుంటే) ఆయన వారికి పరిశుద్ధాత్మను ఇస్తానన్నారు. **యోహాను 7:37-39-** "ఆ పండుగలో మహాదినమైన అంత్యదినమున యేసు నిలిచి ఎవడైనను దప్పిగొనిన యెడల నాయొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను. నాయందు విశ్వాసముంచువాడెవడో లేఖనము చెప్పినట్లు వాని కడుపులోనుండి జీవజల నదులు పారునని బిగ్గరగా చెప్పెను. **తనయందు విశ్వాసముంచువాడు పొందబోవు ఆత్మను గూర్చి ఆయన ఈ మాట చెప్పెను. యేసు ఇంకను మహిమపరచబడలేదు గనుక ఆత్మ ఇంకను అనుగ్రహింపబడియుండలేదు".**

**యోహాను 4:10-15లో** నీళ్ళు ఇచ్చి యేసును చూడగలం. "అందుకు యేసు- నీవు దేవుని వరమును నాకు దాహమునకిమ్మని నిన్ను అడుగుచున్న వాడెవడో అదియు ఎరిగియుంటే నీవు ఆయనను అడుగుదువు. ఆయన నీకు జీవజలమునిచ్చునని ఆమెతో చెప్పెను. అప్పుడా స్త్రీ- అయ్యా, ఈబావి లోతైనది, చేదుకొనుటకు నీకేమియు లేదే, ఆ జీవజలము ఏలాగు నీకు దొరుకును? తానును తన కుమార్లును, పశువులును, ఈ బావి నీళ్ళుత్రాగి మాకిచ్చిన మన తండ్రియైన యాకోబుకంటే నీవు గొప్పవాడవా? అని ఆయనను అడిగెను? అందుకు యేసు- ఈ నీళ్ళు త్రాగు ప్రతివాడును దప్పిగొనును, నేనిచ్చు నీళ్ళు త్రాగువాడెప్పుడును దప్పిగొనడు. నేను వానికిచ్చు నీళ్ళు నిత్య జీవమునకై వానిలో నీటి బుగ్గగా ఉండునని ఆమెతో చెప్పెను".

**లూకా 24:49లో** యేసు తన శిష్యులతో చెప్పారు- "ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీమీదికి పంపుచున్నాను. మీరు పైనుండి శక్తి పొందువరకు పట్టణములో నిలిచియుండుడని వారితో చెప్పెను".

## ఇత్తడి గంగాళము :

ఇశ్రాయేలీయుల పిల్లలు (సహజ సంఘం) అరణ్యంలో ఉన్నప్పుడు మోషే ప్రత్యక్ష గుడారంలో (ఉంచిన) ఇత్తడి గంగాళములో నీటితో నింపినట్లు చూస్తాం. **నిర్గమ 40:7- 'ప్రత్యక్షపు గుడారమునకు బలిపీఠమునకు మధ్యను గంగాళము ఉంచి దానిలో నీళ్ళు నింపవలెను". దేవుని వాక్యం చెప్తుతుంది. గంగాళము నీటితో నింపాలి అని. నీరు వచ్చేది మాత్రం బండనుండి మాత్రమే.**

యాజకులు శుభ్రపరచుకొనుటకు గంగాళములో నీరు ఉపయోగపడుతుంది.

**నిర్గమ 30:18-19** "ప్రత్యక్షపు గుడారముకు బలిపీఠమునకు నడుమ దానిని నీళ్ళతో నింపవలెను. ఆ నీళ్ళతో అహరోనును అతని కుమారులును తమ చేతులను కాళ్ళను కడుగుకొనవలెను". చేతులు మన క్రియలను కాళ్ళు మన నడతను తెలియజేస్తాయి.

సహజ యాజకులు ఇప్పుడున్న మ నకు ఆత్మీయ యాజకులకు గుర్తుగా ఉంది. **1పేతురు 2:5&9-** "యేసుక్రీస్తు ద్వారా దేవునికి అనుకూలమగు ఆత్మ సంబంధమైన బలులనర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా ఉండునట్లు మీరును సజీవమన రాళ్ళవలే నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు." అలాగే ప్రకటన **1:6-** **"మనలను ప్రేమించుచు తన రక్తము వలన మన పాపములనుండి మనలను విడిపించిన వానిని మహిమయు ప్రభావమును యుగయుగములకు కలుగును గాక. ఆమెన్.** ఆయన మనలను తన తండ్రియగు దేవునికి ఒక రాజ్యముగాను యాజకలుఉగాను చేసెను". ప్రకటన **5:10- "ఆ పెద్దలు నీవు ఆగ్రంథమును తీసుకొని దాని ముద్రలను విప్పుటకు యోగ్యుడవు, నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి ప్రతి వంశములోను ఆయా భాషలు మాటలాడు వారిలోను ప్రతి జనములోను దేవునికి వారిని ఒక రాజ్యముగాను యాజకులుగాను చేసితివి గనుక వారు భూలోకమందు ఏలుదురని క్రొత్త పాట పాడుదురు".**

## అరణ్యంలో ప్రయాణం

సహజ ఇశ్రాయేలు 40 సం॥ బండనుండి వచ్చిన నీటితో అరణ్యంలో త్రాగుతు, శుభ్రపరచుకొంటూ గడిపినట్లుగా అలాగే (ఆత్మీయ ఇశ్రాయేలుకు ఆత్మీయ యాజకులకు) 40 సం॥ ప్రయాణంలో అంటే 40×50=2000 సం॥ (యేసుప్రభువు పునరుత్థానుడైన ఏటనుండి ఆయన తిరిగి వచ్చేవరకు) మనవ కూడా బండలోనిది వచ్చు నీరు త్రాగి దానిలో శుద్ధిచేసుకోవడానికి తీసుకోవాలి.

యేసు చెప్పారు- **మత్తయి 5:6- "నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు;** వారు తృప్తిపరచబడుదురు"

మనం ఇప్పుడు శుద్ధిచేసుకునే నీరు వాక్యమనే నీరే. ఎఫెసి 5:26- "అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమ గల సంఘముగాను దానిని నిలువబెట్టుకొనవలెనని వాక్యముతో ఉదక స్నానముచేత దానిని పవిత్రపరచి పరిశుద్ధ పరచుటకై దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను'.

వాక్యముతో ఉదక స్నానము చేయుటకు కారణం. మనలను కడిగి పవిత్రపరచడం అంటే ప్రతి మలినం, తప్పును, ముడతను తొలగించుట. ఇవి మన ఆత్మీయ హృదయ పాపానికి సాదృశ్యంగా ఉన్నాయి.

గంగాళం స్త్రీలు చూసుకునే అద్దాల ఇత్తడితో చేయబడింది. నిర్గమ **38:8- "అతడు ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమున సేవింప వచ్చిన సేవకరాండ్రు అద్దములతో ఇతంతడి గంగాళమును దాని పీటను చేసెను".**

**ఇత్తడి పాపానికి తీర్పుగా ఉంది.** కాబట్టి ఇత్తడి గంగాళం ద్వారా పాపం తీర్పు తీర్చబడినట్లు చూస్తాము. కాబట్టి యాజకులు చనిపోకుండా ఉండటానికి ఆ నీటితో శుద్ధిచేసుకోవాలని దేవునిచే ఆజ్ఞాపించబడ్డారు. నిర్గమ **30:19-20-** "ఆ నీళ్ళతో అహరోనును అతని కుమారులను తమ చేతులను కాళ్ళను కడుగుకొనవలెను. వారు ప్రత్యక్షపు గుడారములోనికి వెళ్ళునప్పుడు సేవచేసి యెహోవాకు హోమ ధూపము నర్పించుటకు బలిపీఠము నొద్దకు వచ్చునప్పుడు తాము చావక యుండునట్లు నీళ్ళతో కడుగుకొనవలెను". **మనంకూడా ఆత్మీయంగా, శరీరకంగాను చనిపోకుండా ఆత్మీయ యాజకులుగా దేవుని వాక్యమనే నీటితో కడగబడాలి.**

దేవుని వాక్యం చూచుకొనే అద్దంలా ఉంది. **2కొరింథి 3:18-** "మనమందరమును ముసుకులేని ముఖంతో ప్రభువుయొక్క మహిమను అద్దమువలే ప్రతిబింబింపజేయుచు మహిమ నుండి అధిక మహిమను పొందుచు ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము". **ఆంప్లిఫైడ్ బైబిల్ ప్రకారము : "మనమందరమును ముసుకులేని ముఖముతో ప్రభువుయొక్క మహిమను (దేవుని వాక్యమును) అద్దంవలే చూపిస్తూ దేవుని మహిమలోనికి మార్చబడుతూ ఆయన సమృద్ధిలోనికి మహిమనుండి అధిక మహిమకు ఆయన ఆత్మచేత అభివృద్ధి చెందుతాము".** మనం **దేవుని వాక్యమును చూస్తూ ఉండాలి.** ఎందుకంటే దేవుని వాక్యం మనలను మహిమనుండి అధిక మహిమలోనికి మారుస్తుంది. ఆమెన్.

## అభిషేకించబడిన రాయి

యాకోబు (దిండుగా) తలగడగా వాడిన రాయియే ఇశ్రాయేలీయుల పిల్లలను వెంబడించిన రాయి (బండ) ఒకటిగా ఉండవచ్చు. **ఆది. 28:10-15-** "యాకోబు బయేర్షెబానుండి బయలుదేరి హారాను వైపు వెళ్ళుచు ఒకచోట చేరి ప్రొద్దు గ్రుంకి ఉన్నందున అక్కడ ఆ రాత్రి నిలిచిపోయి ఆ చోటి రాళ్ళలో ఒకటి తీసుకొని తనకు తలగడగా చేసుకొని అక్కడ పండుకొనెను. అప్పుడతడు ఒక కల కనెను. అందులో ఒక నిచ్చెన భూమిమీద దేవుని దూతలు ఎక్కుచు, దిగుచు దాని కొన ఆకాశమునంటెను. దానిమీద దేవుని దూతలు ఎక్కుచు, దిగుచు నుండిరి. మరియు యెహోవా దానికి పైన నిలిచి- నేను నీ తండ్రియైన అబ్రహాము దేవుడను, ఇస్సాకు దేవుడైన యెహోవాను. నీవు పండుకొనియున్న ఈ భూమిని నీకును నీ సంతానమునకును ఇచ్చెదను. నీ సంతానము భూమిమీద లెక్కకు ఇసుక రేణువులవలే అగును. నీవు పడమటి తట్టును, తూర్పు తట్టును, ఉత్తరపు తట్టును, దక్షిణపు తట్టును వ్యాపించెదవు. భూమియొక్క వంశములన్నియు నీ మూలముగా నీ సంతానము మూలముగా ఆశీర్వదింపబడును". **ఇదిగో నేను నీకు తోడైయుండి, నీవు వెళ్ళు ప్రతి స్థలమందు నిన్ను కాపాడుచు ఈ దేశమునకు నిన్ను మరలా రప్పించెదను. నేను నీతో చెప్పినది నెరవేర్చు వరకు నిన్ను విడువనని చెప్పగా..."**

11 వచనం ఎక్కువ వివరముగా **ఆంప్లిఫైడ్ బైబిల్ చూపుతుంది. " ఆస్థలానికి వచ్చేసరికి ప్రొద్దు గ్రుంకినందున అక్కడ నిలిచెను. ఒక రాయి తీసుకొని తలగడగి చేసుకొని పొడుకుని నిద్రపోయెను, యాకోబు నిద్ర పోతున్నప్పుడు అతను ఒక కల కన్నాడు. అందులో ఒక నిచ్చెనపైన ప్రభువు నిలుచున్నాడు. ప్రభువు అబ్రహాము ఇస్సాకులతో చేసిన వాగ్దానం యాకోబుతో స్థిరపరుస్తున్నాడు.**

**ఆది. 28:16-22-** "యాకోబు నిద్ర తెలిసి నిశ్చయముగా యెహోవా ఈ స్థలమందుఉన్నాడు; అది నాకు తెలియక పోయెననుకొని భయపడి ఈ స్థలము భయంకరము. ఇది దేవుని మందిరమే గాని వేరొకటి కాదు. పరలోకపు గవిని ఇదే అనుకొనెను. తెల్లవారినప్పుడు యాకోబు లేచి తన తలగడగా చేసుకొనిన రాయితీసి దానిని స్తంభముగా నిలిపి దానిమీద నూనె పోసెను. మరియు అతడు ఆ స్థలమునకు బేతేలను పేరు పెట్టెను. అయితే మొదట ఆ ఊరు పేరు లూజు. అప్పుడు యాకోబు నేను తిరిగి నా తండ్రి ఇంటికి క్షేమముగా వచ్చునట్లు దేవుడు నాకు తోడైయుండి నేను వెళ్ళుచున్న ఈ మార్గములలో నన్ను కాపాడి, తినుటకు ఆహారమును, ధరించుకొనుటకు వస్త్రములను నాకు దయచేసిన యెడల యెహోవా నాకు దేవుడై యుండును. మరియు స్థంభముగా నేను నిలిపిన ఈ రాయి దేవుని మందిరమగును. మరియు నీవు నాకిచ్చు యావత్తులో పదియవ వంతు నిశ్చయముగా నీకు చెల్లించెదనని మ్రొక్కుకొనెను". ఇక్కడ మనం చూస్తే యాకోబు భయపడి అనుకున్నాడు. ఇది దేవుని ఇల్లే. కాబట్టి తాను తలగడగా ఉపయోగించిన రాయి పై నూనె పోసి దానికి బేతేలలు అను పేరు పెట్టాడు. **బేతేలు అనగా దేవుని ఇల్లు అని అర్థం.**

యేసుప్రభువుకూడా అలాగే పరిశుద్ధాత్మతో అభిషేకించబడినట్లు **అపొ|| 10:38లో చూస్తాం. "అదేమనగా దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను, శక్తితోను అభిషేకించెననునదియే. దేవుడాయనకు తోడైయుండెను గనుక ఆయన మేలు చేయుచు అపవాదిచేత పీడించబడుచున్న వారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను".**

నూనె పరిశుద్ధాత్మ అభిషేకానికి గుర్తు. **ఆది|| 28:18- "తెల్లవారినప్పుడు యాకోబు లేచి తాను తలగడగా చేసికొనిన రాయి తీసి దానిని స్థంభముగా నిలిపి దాని కొనమీద నూనె పోసెను".** ఇక్కడ మనం యాకోబు ఒక రకంగా పరిశుద్ధాత్మగా అభిషేకింపబడలొన రాయిని యేసుప్రభువు గుర్తుగా చూడవచ్చు.

కాని యేసు చెప్పారు- **యోహాను 7:37-39-** "**ఆ పండుగలో మహాదినమైన అంత్యదినమున యేసు నిలిచి ఎవడైనను దప్పిగొనిన యెడల నా యొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను; నాయందు విశ్వాసముంచు వాడెవడో లేఖనము చెప్పినట్లు వాని కడుపులోనుండి జీవజలనదులు పారునని బిగ్గరగా చెప్పెను.** తనయందు విశ్వాసముంచువారు పొందబోవు ఆత్మను గూర్చి ఆయన ఈ మాట చెప్పెను. యేసు ఇంకను మహిమపరచబడలేదు గనుక ఆత్మ ఇంకను అనుగ్రహింపబడియుండలేదు". ఈ వాక్యం మనలను యెషయా 12:3కు నడిపిస్తుంది. "కావున మీరు ఆనందపడి రక్షణార్థములైన బావులలోనుండి నీళ్ళు చేదుకొందురు.

## బండపై పునాది వేయబడిన సంఘం

యేసు చెప్పారు- ఆయన బండపై తన సంఘమును కట్టుదును అని. ఆయనగూర్చి చెప్పుకొంటూ ఆయనే బండ. **మత్తయి 16:18-** "మరియు నీవు పేతురువు. ఈ బండమీద నా సంఘమును కట్టుదును. పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువనేరవని నేను మీతో చెప్పుచున్నాను".

**మత్తయి 21:42-** "మరియు యేసు వారిని చూచి ఇల్లు కట్టినవారు నిషేధించు రాయి మూలకు తల రాయి ఆయెను. ఇది ప్రభువు వలననే కలిగెను ఇది మన కన్నులకు ఆశ్చర్యము అనుమాట మీరు లేఖనములలో ఎన్నడును చదువలేదా? **కీర్తనలు 118: 22-** "ఇల్లు కట్టువారు నిషేధించిన రాయి మూలకు తలరాయి ఆయెను. **యెషయా 53:3.** - "మనుష్యుల వలన విసర్జించబడినవాడును, వ్యసనాక్రాంతుడుగాను వ్యాధి ననుభవించినవాడుగాను ఉండెను. అతడు తృణీకరింపబడినవాడు గనుక మనము అతనిని ఎన్నికచేయక పోతిమి.

**మార్కు 12:10-** "ఇల్లు కట్టువారు నిషేధించాన రాయి మూలకు తలరాయి ఆయెను".

**లూకా 20:17-** "ఆయన వారిని చూచి అలాగైతే ఇల్లు కట్టువారు నిషేధించిన రాయి మూలకు తలరాయి ఆయెను అని వ్రాయబడిన మాట ఏమిటి?"

**అపొ|| 4:11లో** యేసును మూలకు తలరాయిగా చూస్తాం. ఇల్లు కట్టువారైన మీరు తృణీకరించిన రాయి ఆయనే. ఆ రాయి తలరాయి ఆయెను".

యేసుక్రీస్తే దేవుని ఇంటికి ముఖ్యమైన మూలరాయి. ఎఫెసి 2:20- **"క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపోస్తలులును ప్రవక్తలును వేసిన పునాది మీద వారు కట్టబడుచున్నారు".**

వీటి కిరకు ఇతర లేఖనములు **యెషయా 28:16-** "ప్రభువగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. సీయోనులో పునాదిగా రాతిని వేసినవాడను నేనే. అది పరిశోధింపబడిన రాయి. అమూల్యమైన తలరాయి. బహు స్థిరమైన మూలరాయియై యున్నది. విశ్వసించువాడు కలవరపడును". **ఆంప్లిఫైడ్ బైబిల్ ప్రకారము : "ప్రభువైన యెహోవా సెలవిస్తున్నారు- ఇదిగో నేను సీయోనులో ఒక పునాది రాయి వేస్తున్నాను. అది పరిశోధించబడిన రాయి, అమూల్యమైన రాయి. విశ్వసించువారు (ఆధారపడినవారు, గుర్తించినవారు, ఆరాయిని ఆశ్రయించినవారు) సిగ్గుపడరు, కలవరపడరు.** అలాగే **పేతురు 2:6-8-** "ఏలయనగా ఇదిగో నేను ముఖ్యమును ఏర్పరచబడినదియు అమూల్యమునగు మూలరాతిని సీయోనులో స్థాపించుచున్నాను. ఆయనయందు విశ్వాసముంచువాడు ఏమాత్రము సిగ్గుపడడు. అను లేఖనమందు వ్రాయబడియున్నది. విశ్వసించుచున్న మీకు ఆయన ముఖ్యమైనవాడు. విశ్వసింపనివానికైతే ఇల్లు కట్టువారు ఏ రాయిని నిషేధించిరో అదే మూలకు తలరాయి ఆయెను. మరియు అది అడ్డురాయియు, అడ్డు బండయు ఆయెను". కట్టువారు వాక్యమునకు అవిధేయులై తొట్రిల్లుచున్నారు. దానికే వారు నియమింపబడిరి".

**నీ ఇంటిని బండపై కట్టు**

యేసు చెప్పారు- జ్ఞానులైన విశ్వాసులు ఖచ్చితంగా ఇంటిని బండపై కడతారు. **మత్తయి 7:24-27-** "కాబట్టి ఈ నా మాటలు విని వాటి చొప్పున చేయు ప్రతివాడును బండమీద తన ఇల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును. వాన కురిసెను, వరదలు వచ్చును, గాలి విసిరి ఆ ఇంటిమీద కొట్టెను గాని దాని పునాది బండమీద వేయబడెను గనుక అది పడలేదు. మరియు ఈ నా మాటలు విని వాటిచొప్పున చేయని ప్రతివాడును ఇసుకమీద తన ఇల్లు కట్టుకొనిన బుద్ధిహీనుని పోలియుండును. వాన కురిసెను, వరదలు వచ్చెను గాలి విసిరి ఆ ఇంటిమీద కొట్టెను. అప్పుడది కూలబడెను, దాని పాటు గొప్పదని చెప్పెను".

**నీరు, గోధుమలు మరియు తేనె**

**కీర్తనలు 81:16-** "అతి శ్రేష్టమైన గోధుమల ననుగ్రహించి నేను వారిని పోషించుదును. కొండ తేనెతో నిన్ను తృప్తిపరచుదును"

**కీర్తనలు 19:7-11-** "యెహోవా నియమించిన ధర్మశాస్త్రము (దేవునివాక్యం) యదార్థమైనది, అది ప్రాణమును తెప్పరిల్లజేయును. యెహోవా శాసనము నమ్మదగినది. అది బుద్ధిహీనులకు జ్ఞానము పుట్టించును. యెహోవా ఉపదేశములు నిర్దోషమైనవి. అది కన్నులకు వెలుగునిచ్చును. యెహోవా న్యాయవిధులు సత్యమైనవి. అవి కేవలము న్యామైనవి. అవి బంగారు కంటెను విస్తారమైన మేలిమి బంగారు కంటెను కోరదగినవి. తేనెకంటెను జుంటె తేనెధారలకంటెను మధురమైనవి. వాటివలన నీ సేవకుడు హెచ్చరిక నొందును. వాటిని గైకొనుట వలన గొప్ప లాభము కలుగును".

అపొ॥ యోహాను లాగానే మనంకూడా ఆపుస్తకం తినడానికి ఆదేశించబడ్డాం. మనకు దానిని రుచిచూచి తెలియజేయబడింది. **ప్రకటన 10:9-10-** "నేను ఆ దూతయొద్దకు వెళ్ళి ఈ చిన్న పుస్తకము నాకిమ్మని అడుగగా ఆయన దానిని తీసికొని తినివేయుము. అది నీ కడుపుకు చేదగును గాని నీనోటికి తేనెవలే మధురముగా ఉండునని నాతో చెప్పెను. **అంతట నేను ఆ చిన్న పుస్తకమును దూత చేతిలోనుండి తీసికొని దానిని తినివేసితిని. అది నా నోటికి తేనెవలే మధురముగా ఉండెను గాని నేను దానిని తినివేసిన తరువాత నా కడుపుకు చేదాయెను".**

**ఒక ఖచ్చితమైన బండ**

**కీర్తనలు 18:2-** "యెహోవా నా శైలము, నా కోట, నన్ను రక్షించువాడు నా రక్షణ శృంగము, నా ఉన్నత దుర్గము, నా దేవుడు. నేను ఆశ్రయించియున్న నా దుర్గము."

**కీర్తనలు 27:5-** "ఆపత్కాలమున ఆయన తన పర్ణశాలలో నన్ను దాచును. తన గుడారపు మాటున నన్ను దాచును. ఆశ్రయదుర్గము మీద నన్ను ఎక్కించును".

**కీర్తనలు 40:2-** "జిగటగల దొంగ ఊబిలోనుండియు ఆయన నన్ను పైకెత్తెను నా పాదములు బండమీద నిలిపి నా అడుగులు స్థిరపరచెను".

**కీర్తనలు 62:2-** "ఆయనే నా ఆశ్రయదుర్గము; ఆయనే నా రక్షణకర్త. ఎత్తయిన నాకోట ఆయనే; నేను అంతగా కదిలింపబడను".

**కీర్తనలు 62:7-** "నా రక్షణకు నా మహిమకు దేవుడే ఆధారము. నా బలమైన ఆశ్రయదుర్గము. నా ఆశ్రయము దేవునియందు ఉన్నది".

**కీర్తనలు 92:15-** "నాకు ఆశ్రయ దుర్గమైన యెహోవా యథార్థవంతుడనియు ఆయనయందు ఏ చెడుతనము లేదనియు ప్రసిద్ధి చేయుటకై"

**కీర్తనలు 94:22-** "యెహోవా నాకు ఎత్తయిన కోట, నా దేవుడు నాకు ఆశ్రయ దుర్గము".

**బండద్వారా విజయం**

నెబుకద్నెజరు కలలో ఒక విగ్రహం కనిపిస్తుంది. ఆవిగ్రహం పాదంమీద ఒక రాయి తొలిగినట్లుగా మనం చూస్తాం. ఆ రాయి యేసుక్రీస్తుకు సాదృశ్యంగా ఉంది. **దానియేలు 2:34-35- 34వ॥** "మరియు చేతి సహాయం లేకుండా తీయబడిన ఒక రాయి. ఇనుమును మట్టియు కలిసిన ఆ ప్రతిమయొక్క పాదములమీద పడి దాని పాదములను తుత్తునియలుగా విరుగగొట్టినట్లు కనబడెను". వచనం 45- "చేతి సహాయం లేకుండా పర్వతమునుండి తీయబడిన ఆ రాయి ఇనుమును ఇత్తడిని మట్టిని వెండిని బంగారమును పగుటగొట్టగా తమరు చూచితిరే. ఎందువలన మహాదేవుడు ముందు జరుగబోవు సంగతిని రాజునకు తెలియజేసియున్నాడు. కల నిశ్చయము, దాని భావము నమ్మదగినది అని దానియేలు రాజుతో చెప్పెను".

చివరిగా ప్రకటన గ్రంథంలో ఒక స్త్రీ చంద్రునిపై (పెద్ద బండ లేక రాయి) నిలబడడం చూస్తాం. అది ఆమె పునాది (ఆధారం). **ప్రకటన 12:1-** "అప్పుడు పరలోకమందు ఒక గొప్ప సూచన కనబడెను. అదేమనగా సూర్యుని ధరించుకొనిన యొక స్త్రీ ఆమె పాదములక్రింద చంద్రుడును శిరస్సుమీద పండ్రెండు నక్షత్రముల కిరీటమును ఉండెను". **చంద్రుడు ప్రభువైన యేసుక్రీస్తుకు మరియు మహిమను ధరించి పెండ్లి కుమార్తెకు సంపూర్ణ సంఘానికి సాదృశ్యంగా ఉంది.**ఇశ్రాయేలీయుల పిల్లలు (సహజ సంఘం) అరణ్యంలో ఉన్నప్పుడు మోషే ప్రత్యక్ష గుడారములో (ఉంచిన ఇత్తడి గంగాళములో నీటితో నింపినట్లు మనంచూస్తాం. నిర్గమ 40:7- "ప్రత్యక్షపు గుడారమునకును బలిపీఠమునకును మధ్యను గంగాళము ఉంచి దానిలో నీళ్ళు నింపవలెను". దేవుని వాక్యం చెపుతుంది. గంగాళము నీటితో నింపాలి అని. ఆ నీరు వచ్చేది మాత్రం బండనుండి. యాజకులు శుభ్రపరచుకొనుటకు గంగాళములో నీరు ఉపయోగపడుతుంది.

నిర్గమ 30:18-19- "ప్రత్యక్షపు గుడారమునకు బలిపీఠమునకు నడుమ దాని నీళ్ళతో నింపవలెను. ఆనీళ్ళతో అహరోనును అతని కుమారులును తమ చేతులను కాళ్ళను కడుగుకొనవలెను". చేతులు మన క్రియలను, కాళ్ళు మన నడతను తెలియజేస్తాయి.

కాబట్టి బండ నుండి వ్చిన ఆ నీరు త్రాగులకు మాత్రమే కాదు యాజకులు తమ్మును తాము శుద్ధిచేసుకొనుటకు మేలుకరంగా ఉంటుంది.

